

ముగింపు కార్యక్రమంలో పాల్గొన్న వేద వర్సిటీ వీసీ రాణీసదాశివమూర్తి తదితరులు



## మన సంస్కృతిని పరిరక్షించుకోవాలి

**'విరించి' ముగింపు కార్యక్రమంలో వేద వర్సిటీ వీసీ రాణీసదాశివమూర్తి**





తిరుపతి (విశ్వవిద్యాలయాలు), మార్చి 13 (ఆంధ్రజ్యోతి): మన భారతీయ సంస్కృతీ సంప్రదాయాలను పరిరక్షించుకోవలసిన బాధ్యత ఈ తరంపై ఉందని ఎస్వీ వేద విశ్వవిద్యాలయ వీసీ ప్రొఫెసర్ రాణీసదాశివమూర్తి పేర్కొన్నారు. పద్మావతి మహిళా యూనివర్సిటీ వేదికగా రెండు రోజులుగా నిర్వహించిన విరించి-2025 కార్యక్రమం గురువారం ముగిసింది. ఈ ముగింపు సభలో వీసీ మాట్లాడుతూ.. విరించి కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లోని సృజనాత్మక భావాలను వెలికి తీయడం అభినందనీయమన్నారు. మన సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించే విధంగా కళలు ఉన్నాయనారు. పద్మావతి వర్సిటీ వీసీ ప్రొఫెసర్ వెన్నం ఉమ మాట్లాడుతూ.. చదువుతో పాటు క్రీడా, సాంస్కృతిక అంశాలకు కూడా వర్సిటీ ప్రాధాన్యం ఇస్తోందన్నారు. విద్యార్థులు తమలోని ప్రతిభను ప్రదర్శించడానికి విరించి చక్కని వేదికగా నిలిచిందని రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎన్.రజని పేర్కొన్నారు. రెండో రోజున ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి. ఈ కార్యక్రమంలో అధికారులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.







## మేనేజ్‌మెంట్ ఫర్ స్టార్టప్స్‌పై సదస్సు

**ప్రజాశక్తి - క్యాంపస్:** శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం డిపార్టుమెంటు ఆఫ్ కంప్యూటర్ సైన్స్, ఇన్‌స్టిట్యూషన్ ఇన్నోవేషన్ కౌన్సిల్ ఆధ్వర్యంలో బుధవారం 'ప్రొటెక్టింగ్ ఇంటలెక్చువల్ ప్రాపర్టీ రైట్స్ అండ్ ఐపీ మేనేజ్మెంట్ ఫర్ స్టార్టప్స్' పై సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్ డాక్టర్ కోటా నీల మణికంఠ మాట్లాడుతూ విద్యార్థులకు ప్రాపర్టీ రైట్స్, ట్రేడ్ మార్క్స్, పేటెంట్స్ అండ్ పబ్లికేషన్స్' అంశాలపై అవగాహన కల్పించారు. దాంతో పాటుగా ఐపి రైట్స్ ని ఎలా సద్వినియోగ పరుచుకోవాలో తెలిపారు. కొత్త సంస్థను లేదా ఆలోచనను మనం ఎలా వాణిజ్యపరంగా మార్చుకోవచ్చని వివరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, విభాగాధిపతులు, ఐసిసి సభ్యులు ప్రొఫెసర్ టి శోభారాణి, డాక్టర్ లత పాల్గొన్నారు.




## లక్ష్య సాధనకు నిబద్ధతతో పనిచేయాలి




**మాట్లాడుతున్న వీసీ ప్రొఫెసర్ ఉమ**

**తిరుపతి సిటీ:** మహిళలు ఉన్నత లక్ష్యసాధనకు నిబద్ధతతో అడుగు ముందుకు వేయాలని, అప్పుడే విజయం సొంతమవుతుందని మహిళా వర్సిటీ వీసీ ప్రొఫెసర్ ఉమ పేర్కొన్నారు. పద్మావతి మహిళా వర్సిటీ, మహిళా అధ్యయన కేంద్రం సంయుక్తంగా వే ఫౌండేషన్ సహకారంతో శనివారం సావేరి సెమినార్ హాల్‌లో అంతర్జాతీయ మహిళా దినోత్సవం నిర్వహించారు. మహిళా దినోత్సవం 2025 థీమ్ ఫర్ ఆల్ విమెన్ అండ్ గర్ల్స్ రైట్స్, ఈక్వాలిటీ, ఎంపవర్‌మెంట్ అనే అంశంపై విద్యార్థినులకు అవగాహన కల్పించారు. స్విమ్స్ కార్డియాలజిస్ట్ ప్రొఫెసర్ వి.వనజాక్షమ్మ మహిళల ఆరోగ్య సంరక్షణపై వివరించారు. కార్యక్రమంలో డీన్ కొలకలూరి మధుజ్యోతి, మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ, సుధారెడ్డి, మాజీ వైస్ వీసీ ప్రొఫెసర్ దుర్గా భవాని, ఇన్‌చార్జి రిజిస్ట్రార్ గీతావాణి, వే ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ పైడి అంకయ్య, మహిళా అధ్యయన శాఖ ఇన్‌చార్జి డాక్టర్ నీరజ తదితరులు పాల్గొన్నారు.

## సహజసిద్ధమైన ఆహారంతోనే ఆరోగ్య సంరక్షణ.



**తిరుపతి విద్య, మార్చి 15 ప్రభాత వార్త** రసాయన ఎరువులు, క్రిమిసంహారక మందులు వాడకుండా సహజసిద్ధంగా పండే ఆహారం ఎంతోనే మానవుని ఆరోగ్య సంరక్షణ సాధ్యమని ప్రకృతి వ్యవసాయ నిపుణలు ప్రకృతివనం ప్రసాద్ పేర్కొన్నారు. పబ్లిక్ రిలేషన్స్ సొసైటీ ఆఫ్ ఇండియా తిరుపతి చాప్టర్, జూనియర్ ఛాంబర్ ఇంటర్నేషనల్ సంయుక్త ఆధ్వర్యంలో శనివారం పద్మావతి మహిళా వర్సిటీ సావేరి హాల్లో సంపూర్ణ ఆరోగ్యంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా విచ్చేసి మాట్లాడుతూ ఎలాంటి ఆహారం తీసుకోవాలనే విషయంలో శరీరం చెప్పినట్టు వినేలా అదుపులో పెట్టుకోవాలని సూచించారు. చక్కటి శారీరక శక్తికి తృణధాన్యాలతో పాటు రాగులు, సజ్జలు విరివిగా వాడాలన్నారు. సాయంకాలం వేళల్లో త్వరగా భోజనం చేయాలని, గూట్లో దీపం నోట్లో ముద్ద అన్న నానుడిని పాటించాలని కోరారు. జేసీఐ జోన్ ఛైర్మన్ గోపి కిషోర్ మాట్లాడుతూ మానవుల శారీరక, మానసిక ఆరోగ్యం కోసం భూమిని రసాయనాల బారి నుండి రక్షించాలన్నారు. అనంతరం మహిళా వర్సిటీ వీసీ ఆచార్య ఉమకు జ్ఞాపిక ప్రదానం చేసి సత్కరించారు. ఈ కార్యక్రమంలో మహిళా వర్సిటీ పీఆర్వో రజనీ, పీఆర్ఎస్ఐ తిరుపతి చాప్టర్ ఛైర్మన్ శ్రీనివాసరావు, సెక్రటరీ దుద్యాల చంద్రమోహన్, కోశాధికారి చక్రవర్తి రాఘవన్, వైస్ ఛైర్మన్ శంకర్, సెక్రటరీ సోమయ్య, మాజీ ఛైర్మన్లు డాక్టర్ స్వరాజ్యలక్ష్మి, ఆచార్య త్రిపురసుందరి, స్థానికులు పాల్గొన్నారు.

## విద్యా ఉపాధిపై ఏఐ పాత్ర కీలకం

**తిరుపతి విద్య, మార్చి 25 ప్రభాతవార్త**



ఆధునిక ప్రపంచంలో విద్య, ఉపాధి రంగాలలో ఆర్టిఫీషియల్ ఇంటెలిజన్స్ ప్రభావం కీలకంగా మారుతోందని ఏపీ ప్రభుత్వ ప్రతినిధి భవానీ శంకర్ పేర్కొన్నారు. ఏపీ నైపుణ్యాభివృద్ధి మండలి, మైక్రోసాఫ్ట్ సంయుక్త సహకారంతో పద్మావతి మహిళా వర్సిటీ డీఎస్టి క్యూరీ ఏఐ సెంటర్ ఆధ్వర్యంలో వర్సిటీలోని ఇందిరా ప్రియదర్శినీ ఆడిటోరియంలో మూడు రోజుల పాటు మైక్రోసాఫ్ట్ ఏఐ, నైపుణ్యాభివృద్ధి అనే అంశంపై జరగనున్న వర్క్ షాప్ ను ఆయన వర్సిటీ అధికారులు, అతిథులతో కలసి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సాంప్రదాయ, ఆన్లైన్ ద్వారా విద్య నభ్యసించడానికి రిమోట్ లర్నింగు తేడా ఉందన్నారు. సాంకేతిక విద్య ద్వారా విద్యార్థులను సాధికారపరచడం కోసం ఉమెన్ రాక్ ఇన్ ఐటీ వంటి కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని తెలిపారు. అనంతరం సాంప్రాసాఫ్ట్ సంస్థ సీఈఓ మల్లిక్ మాట్లాడుతూ ఇంటర్నెట్, సాంకేతికత పురోగతులపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఆంధ్రప్రదేశ్ అంతటా 50,000 మంది విద్యార్థులకు ఏఐపై శిక్షణ ఇవ్వాలనే మైక్రోసాఫ్ట్ సంస్థ దృష్టి సారించిందన్నారు. ప్రపంచ ఉద్యోగ మార్కెట్లపై జనరేటివ్ ఏఐ ప్రభావాన్ని, ఏఐఆధారిత సాధనాలు సాఫ్ట్వేర్ అభివద్ధిని ఎలా మారుస్తున్నాయో కూడా చర్చించారు. వీసీ ప్రొఫెసర్ ఉమ మాట్లాడుతూ ఉద్యోగ అవకాశాలు మెరుగుపరుచుకోవాలంటే విద్యతో పాటు ఏఐ పై విద్యార్థినులు దృష్టి సారించాలన్నారు. ఈ కార్యక్రమంలో డీన్ టి సుధ, స్కూల్ ఆఫ్ ఇంజనీరింగ్ డైరెక్టర్ మల్లికార్జున, ప్రొఫెసర్ వెంకటకృష్ణ, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రాసెస్ డిజైన్ డెవలప్మెంట్‌పై ప్రత్యేక వర్క్‌షాప్



వర్క్ షాప్‌నకు హాజరైన ముఖ్య వక్తతో విద్యార్థులు

## ముగిసిన అంగన్వాడి కార్యకర్తల శిక్షణ



శిక్షణాంశాల పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న దృశ్యం

**తిరుపతి ఎడ్యుకేషన్ మార్చి 19 (ఆంధ్రప్రభ):** శ్రీపద్మావతి మహిళా విశ్వవిద్యాలయం గత మూడు రోజులుగా సత్యవేడు అంగన్వాడి కార్యకర్తలకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమం బుధవారం ఘనంగా ముగిసింది. ఈ కార్యక్రమాన్ని గృహవిజ్ఞానశాస్త్రం విభాగం, విజయవాహిని ఛారిటబుల్ ఫౌండేషన్ సహకారం టాటా ట్రస్ట్స్ మద్దతుతో నిర్వహించారు. ఇందులో విశ్వవిద్యాలయ వైస్-ఛాన్సలర్ ఆచార్య వి. ఉమ తగిన దిశానిర్దేశం చేశారు. శిక్షకులు చురుకుగా పాల్గొన్నందుకు వారిని అభినందించారు. ముఖ్య అతిథిగా హాజరైన రిజిస్ట్రార్ ఆచార్య ఎన్.రజని ఈ కార్యక్రమాన్ని ప్రారంభించి శిక్షణాంశాల పుస్తకాన్ని విడుదల చేసి ప్రసంగించారు. కార్యాచరణ అమలు చేయడంలో ప్రముఖ వక్తలను ఆహ్వానించడంలో ఆచార్య ఎం. అరుణ గొప్ప కృషి చేశారు. విసిఎఫ్ ప్రోగ్రామ్ లీడ్ న్యూట్రిషన్, కే.ఎస్.సుబ్రహ్మణ్యం అంగన్‌వాడీ కార్యకర్తలను శిక్షణా కార్యక్రమానికి హాజరు కావడానికి ప్రోత్సహించి కార్యకలాపాల అంతటా తన సహకారాన్ని అందించడంలో కీలక పాత్ర పోషించారు. విభాగాధిపతి డా. వి.బిందు శిక్షణార్థులకు శిక్షణ ప్రాముఖ్యత గురించి వివరించారు. విశ్వవిద్యాలయంలోని వివిధ విభాగాల నిపుణులు, ఐసిడిఎస్ సిబ్బంది ఎస్వీఆర్ఆర్ మెడికల్ కాలేజీకి చెందిన వైద్య నిపుణులు ప్రాథమిక స్పోకెన్ ఇంగ్లిష్ నైపుణ్యాలు, పోషకాహార సంరక్షణ కార్యక్రమాలు, సమాజ సమీకరణ, రికార్డుల నిర్వహణ, తల్లి, శిశువు, చిన్నపిల్లలకు ఆహారం ఇవ్వడం పద్ధతులు, ప్రత్యేక అవసరాలు ఉన్న పిల్లలతో సహా ఆట ఆధారిత పూర్వ బాల్య విద్య, బాల్య అనారోగ్య నివారణ, నాయకత్వం వ్యక్తిత్వ వికాసం, అనారోగ్యం మరణాల చర్యలు, ఆరోగ్య సంరక్షణ సేవలు మొదలైన వాటిలో శిక్షకులకు సమర్థవంతంగా శిక్షణ ఇచ్చారు.




Participants of the workshop on 'Dance Costume and Make-up' posing at the SPMVV campus in Tirupati on Wednesday.

Speakers at the three-day workshop on 'Dance Costume and Make-up' conducted at Sri Padmavati Mahila Viswa Vidyalayam (SPMVV) stressed the importance of delightful appearance in making a concert or a stage show successful.

Published by : Central Networking Facility (CNF), Sri Padmavati Mahila Visvavidyalayam (Women's University), Tirupati-517502